# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



ఆదివారం 14 జులై 2024 , పేజీలు 04


# విధుల నిర్వహణలో ఏఆర్ పోలీసుల కృషి భేష్

**- జిల్లా రక్షణలో సివిల్, ఎ ఆర్ ఫోర్స్ రెండూ కండ్ల లాంటి వారు - ఆర్మ్మార్ రిజర్వ్ ఫోర్సుతో నిర్వహించిన దర్బార్లో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 13 జూలై సూర్య మేజర్ న్యూస్**

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈరోజు ఆర్మ్మార్ రిజర్వ్ ఫోర్స్ తో దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. పెండింగ్ బిల్లుల సమస్య కూడా వీలైనంత త్వరగా తీరుస్తానని తెలిపారు.ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ట్రాఫిక్, క్రైం వంటి ప్రధాన విభాగాలతో పాటు ఏఆర్ విభాగం



కూడా ఎంతో సమర్ధవంతంగా పనిచేస్తొందని పేర్కొన్నారు.ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో ఘర్షణల నివారణలో,పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ,గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల కృషి ఎంతో ఉందని అభినందించారు.

మిగితా ...2లో

## ప్రజా పాలన ధరణి ,వ్యవసాయ ,విద్య ,వైద్యంపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ టౌన్,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజా పాలన ధరణి వ్యవసాయ వైద్యం వన మహోత్సవం మహిళా శక్తి విద్య యాంటీ డ్రగ్స్ పై శనివారం జిల్లా పాలనాధికారి రాజార్షి షా కలెక్టర్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ఆయా శాఖల వారీగా వివరాలు పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి రిమ్స్ డైరెక్టర్ జిల్లా వైద్యాధికారి డి ఈ ఓ సివిల్ సప్లై హార్టికల్చర్ ప్రిన్సిపల్స్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాపేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి..నిందితుల పట్టివేత

**ఆసిఫాబాద్,13 జూలై, సూర్య మేజర్ న్యూస్**



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ..డీవీ.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ మండలం బురుగూడ శివారు ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న సంగాడే.బాలు,సత్రవేణి. మల్లేష్, భీమనపల్లి. సత్తయ్య, వృదారీ. సత్యనారాయణ,ఇవ్వులే. రవీందర్ , వారిని పట్టుకోని, కేసు నమోదు చేసి వారి వద్ద నుండి మూడు మొబైల్ ఫోన్లు 13800/- రూపాయల నగదు స్వాధీనం చేసుకొని ఆసిఫాబాద్ పోలిస్ స్టేషన్‌లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ సిఐ రాణా ప్రతాప్ తెలిపారు.యువత ఇలాంటి ఆన్ లైన్ జూదం, క్రికెట్ బెట్టింగ్‌లు ఆడుతూ అత్యాశకు పోయి జీవితాలు పాడుచేసుకోవదకదని,ఆర్థికంగా నష్టంతో పాటు కేసులు నమోదయ్యితే ఉద్యోగ అవకాశాలు, ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.పేకాట,ఆన్ లైన్ మట్కా,జూదం, ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడే వారి సమాచారం ఇస్తే, ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతాము అని టాస్క్ ఫోర్స్ సిఐ రాణా ప్రతాప్ తెలియచేశారు.

బెల్లంపల్లి రైల్వే స్టేషన్

# ఆకస్మికంగా తనిఖీ

**- దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ మేనేజర్ భరత్ కుమార్ జైన్**



**బెల్లంపల్లి జూలై 13 సూర్య మేజర్ న్యూస్:**

దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ మేనేజర్ భరత్ కుమార్ జైన్ బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైల్వే స్టేషన్ లోని ఆర్వో హెచ్ డిపో షెడ్, రన్నింగ్ రూమ్, సీ అండ్ డబ్ల్యు విభాగాలను పరిశీలించారు. సిక్ లైన్ షెడ్ విస్తరణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బెల్లంపల్లిలోని ఆర్వో హెచ్ డిపో లో వ్యాగన్ల మరమ్మతు పనులను ముమ్మరం చేసి తగు వ్యాగన్లను నిర్ణీత సమయంలో రిపేర్ చేసి ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు కిందిస్థాయి అధికారులకు తగు సూచనలు ఇవ్వాలని కోరారు. అనంతరం డిఆర్ఎం బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే కాలనీలో పర్యటించి తాగునీటి సమస్య క్వార్టర్లలో ఉన్న సమస్యలను రైల్వే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బెల్లంపల్లిలో రైల్వే శాఖకు విస్తారమైన స్థలాలు ఉన్నందున రన్నింగ్ రూమ్ ను పూర్తిస్థాయిలో విస్తరించాలని అందుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డీ ఆర్ ఎం వెంట సురేష్ సీనియర్ డివోఎం బాలరాజ్ కృష్ణ సీనియర్ డిసిఎం సీనియర్ డిఎస్టి ప్రియా అగర్వాల్, బెల్లంపల్లి ఏ డి ఈ ఎన్ ఏ గోపి తదితరులు ఉన్నారు

### సమస్యలు పరిష్కరించాలని డిఆర్ఎంకు ఎంప్లాయిస్ సంఘ్ వినతి

బెల్లంపల్లి రైల్వే స్టేషన్లోని పలు విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డీఆర్ఎం కు దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సెక్రెటరీ జీ ఎస్ ఎన్ వి ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. రైల్వే ఆస్పటల్ ను అభివృద్ధి పరచాలని, కార్మికులకు బెల్లంపల్లిలో తగు క్వార్టర్లు నిర్మించాలని డీఆర్ఎంను కోరారు. రైల్వే స్టేషన్ లోని పలు విభాగాల్లో అదనపు సిబ్బందిని నియమించాలని ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి పరిచి వైద్య నిపుణులను నియమించాలని కోరారు.ఆయన వెంట సీనియర్ కార్మిక నాయకుడు తిరుపాల్ నాయక్ తదితరులు ఉన్నారు.

పర్యావరణ ప్రాముఖ్యతపై

# నేటి విద్యార్థులకు తెలుపాలి

**మందమర్రి టౌన్, జులై 12, సూర్య మేజర్ న్యూస్.**

పర్యావరణ సమతుల్యత, మొక్కల పెంపకం, పచ్చదనం ప్రాముఖ్యత విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ అలవార్చుకుని, మొక్కల పెంపకాన్ని బాధ్యతగా భావించి సంరక్షించాలని మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆదర్శ పాఠశాల ప్రాంగణంలో సింగరేణి నర్సరీ సహకారంతో వంద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం కోసం ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో నూతనంగా ప్రవేశం పొందిన వందమంది విద్యార్థులు స్వయంగా నాటిన మొక్కలను దత్తత తీసుకున్నారని, వారు ప్రతి దినం మొక్కలకు నీరు పోస్తూ, వాటిని కాపాడే సంరక్షణ బాధ్యత తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గ్రీనరీ ఇంచార్జ్ విఠల్, అమీర్ పాషా, శేఖర్, పిడి చిన్నక్క, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





సూర్య



విధుల నిర్వహణలో

# ఏఆర్ పోలీసుల కృషి భేష్

మొదటి పేజీ తరువాయి..

ప్రమోషన్లు, బదిలీలలో సిబ్బంది పనితీరుతో పాటు, ప్రత్యేక అవసరాలు కలిగిన వారిని కూడా దృష్టిలో ఉంచుకుని తగువిధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఏఆర్ విభాగపు సిబ్బంది



సంక్షేమం కోసం మెడికల్ క్యాంపుల నిర్వహణ, ఉచిత రోగ నిర్ధారణ పరీక్షల వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది అని తెలిపారు. భవిష్యత్తులో కూడా వారి సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. పోలీస్ అంటే ఉద్యోగం కాదని అది ఒక సామాజిక బాధ్యతని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ



తమ విధులను క్రమశిక్షణయుతంగా నిర్వర్తించి, బాధ్యత యుతంగా మెదగాలని తెలియజేశారు. ప్రతి ఒక్క సిబ్బంది విధులలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా క్రమశిక్షణతో విధులను నిర్వర్తించాలని ఎవరైనా విధులలో నిర్లక్ష్య పూరిత వైఖరి ప్రదర్శించినట్లు తమ దృష్టికి వస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని అదేవిధంగా పనికి తగిన ఫలితం కూడా అందేలా చూస్తానని తెలియజేశారు. జిల్లాలో స్పెషల్ పార్టీ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో మావోయిస్టు కదలికలను నియంత్రించడంలో స్పెషల్ పార్టీ కృషిని మరువ లేదని తెలియజేశారు. పదిమందికి చెప్పే బాధ్యతాయుత స్థానంలో మనం ఉన్నాం కాబట్టి మనం ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలకు పాల్పడకుండా బాధ్యతగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పిఐ రాణా ప్రతాప్, ఆర్ఐ అడ్మిన్ పెద్దన్న, ఆర్ ఐ ఎం టి ఓ అంజన్న, ఆర్ ఐ హెూంగార్డ్ ఇంచార్జ్ భరత్ భూషణ్, ఆర్ఎస్ఐలు, ఎ ఆర్ ఎస్ ఐ లు , జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు ఎం విజయ శంకర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**కడెం,జులై 13, సూర్య మేజర్ న్యూస్**

కడం మండలం పెద్ద బెల్లల్ గ్రామానికి చెందిన తుప్ప నరేష్ అనుసతను వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తూ వుండే వారు. అయితే అతను గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో భాదపడుతూ,ఎన్ని హాస్పిటల్‌లలో చూపించినను ఆరోగ్యం బాగుపడకపోవడంతో తీవ్ర మనస్తాపం చెంది శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని పురుగుల మందు త్రాగగా, వెంటనే అతనిని నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. చికిత్స పొందుతూ శనివారంతెల్లవారు జామున చనిపోయినాడు అని మృతుడి భార్య రజిత పిర్యాదు మేరకు కడం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.



అవార్డు గ్రహీతను

# సన్మానించిన చిన్ననాటి మిత్రులు.

**లక్ష్మణ చాంద, జులై 13సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో "ఇంటర్ నేషనల్ "ఆస్ట్రో ఎక్స్ లెన్స్ అవార్డు" మరియు "జ్యోతిష్య భీష్మ" బిరుదు పొందిన డా.బిట్లింగ్ ముత్తన్న ను శనివారం మండలంలోని పద్యాలు ఉన్నత



పాఠశాలలో 1994 95 సంవత్సరం నకు చెందిన 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఆయనతోపాటు మరో మిత్రుడు పద్యాలు గ్రామానికి చెందిన శంకర్ స్కూల్ అసిస్టెంట్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టడంతో మిత్రుడు భవిష్యత్తులో మరిన్ని ఆశయాలతో పాటు ఉన్నత శిఖరాలను అందు కోవాలని మిత్రులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్, ఎన్ రాము, వేణు గౌడ్, రమేష్ శ్రీనివాస్, నర్సయ్య , మధుసూదన్ ,రాజా గౌడ్ జీవన్, నరేష్, రాజేశ్వర్ లతోపాటు పలువురు మిత్రులు పాల్గొన్నారు.

## బురద రోడ్డులో ఇబ్బంది పడుతున్న ప్రజలు
## - పట్టించుకోని జిల్లా అధికారులు.ప్రజాప్రతినిధులు

**జైనూర్ జులై13 సూర్య మేజర్ న్యూస్**

వెంటనే రోడ్డు భాగు చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొరెంగ మల్లశ్రీ .జైనూర్ మండల అధ్యక్షుడు మడవి గణపతి డిమాండ్.శనివారం జైనూర్ మండల



కేంద్రములో విలేకరుల సమావేశం పెట్టి జిల్లా అధ్యక్షుడు మల్లశ్రీ మాట్లాడుతూ జైనూర్ మండలంలోని చింతకర్ర,తాడిగుడ కిషన్ నాయక్ తండా తదితర గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. ఆదివాసీ గ్రామాలైన అటవి ప్రాంతంలో నివసించే ఆదివాసులు తమ గ్రామాలకు వెళ్ళాలంటే నరకయాతన అనుభవిస్తున్నారు. చింతకర్ర గ్రామానికి వెళ్ళాలంటే రోడ్డు పూర్తిగా బురదగా,గుంతలుగా.మారింది వాల గ్రామాలకు అబులెన్స్ అస్సలే పోదు, ఏదైన గర్భవతి ఉంటే ఎడ్లబండినే దిక్కు గత ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీకి బిటి రోడ్డు వేస్తం అనీ అన్నారు తప్పా అమయుకులైన ఆదివాసుల ఓటు బ్యాంకు వాడుకొని వదిలేసారు. వెంటనే అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి చింతకర్ర గ్రామపంచాయతీ ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లశ్రీ .మండల అధ్యక్షుడు మడవి గణపతి డిమాండ్ చేశారు .లేని ఎడల ప్రభుత్వం పై గూడ పోరాడానికీ వెనుకాడబోమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి మండల ఉపాధ్యక్షుడు అంకోష్,ప్రధాన కార్యదర్శి కనక నగేష్,కార్యదర్శి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**నేరడిగొండ, జులై 13, సూర్య మేజర్ న్యూస్.**

నాణ్యతతో కూడిన పనులను పూర్తి చేయాలని సంబందిత అధికారులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సూచించారు.శనివారం మండలంలోని కొరిటికల్ శివారులో నూతనంగా నిర్మిస్తున్న చెక్ డ్యామ్ తోపాటు ఇష్బూర్ రాజురా గ్రామాల్లో ఇటీవల నిర్మించిన లోలేవల్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న పలు పనుల్లో జాప్యం జరగకుండా పూర్తిగా నాణ్యమైన వస్తువులు వాడుతూ పనులు పూర్తి చేయాలన్నారు.ఆయన వెంట మాజీ ఎంపిపి సజన్ రాథోడ్ మాజీ పిఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

# మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

**జన్నారం,జులై 13,సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం టీజీపల్లి వద్ద శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా హుటాహుటిన వారిని చికిత్స నిమిత్తం



హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం కొత్తపల్లికి చెందిన జాదవ్ గోపిచంద్ తోపాటు అతని తల్లి జాజా భాయ్, భార్య గీత వీరి కుమారుడు జాదవ్ జైసన్ రాజు (10)లు కలిసి కారులో మందమర్రిలో జరిగిన శుభకార్యానికి వెళ్లి తిరిగి ఉట్నూరు వస్తుండగా టీజీపల్లి వద్ద ఎదురుగా వస్తున్న పశువులను తప్పించబోయి అదుపుతప్పి బలంగా చెట్టుకు ఢీకొట్టడంతో కుమారుడు జాదవ్ జైసన్ రాజ్ (10) అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్ఐ రాజవర్ధన్ తెలిపారు. మిగతా ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా హైదరాబాద్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. కుటుంబ సభ్యులు జాదవ్ భీమ్రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నట్లు ఎస్సై రాజ వర్ధన్ తెలిపారు.

## ఆదివాసి ఎరుకల కులస్తులకు

# సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

## - ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు
## లోకిని రాజు డిమాండ్

**బెల్లంపల్లి, జులై 13, సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్రంలో దయనీయ జీవితాలు గడుపుతున్న తెలంగాణ ఆదివాసి ఎరుకల సామాజిక వర్గానికి చెందిన ప్రజలకు ఉమ్మడి ఆదిలాబాద్



జిల్లాలో గల ఉట్నూర్ ఐటీడీఏ ద్వారా ప్రభుత్వ గిరిజన సంక్షేమ పథకాలు లంబాడాలతో సమానంగా అందేలా చూడాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం స్టేట్ ప్రెసిడెంట్ లోకిని రాజు డిమాండ్ చేశారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ నెంబర్ 2 క్రీడా మైదానం ప్రాంగణం ఆవరణలో నిర్వహించిన సంఘం మండల కమిటీ ఎన్నికలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉట్నూర్ ఐటీడీఏ ద్వారా కేవలం లంబాడ సామాజిక వర్గానికి చెందిన ప్రజలకే అధికారుల ద్వారా ఎక్కువ న్యాయం జరుగుతుందని వారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ఆదివాసి ఎరుకల సామాజిక వర్గానికి ప్రభుత్వ పథకాలు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు అందే విషయంలో ఆదివాసి ఎరుకల సామాజిక వర్గం ప్రజలు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం బెల్లంపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల సంఘం అధ్యక్షుడిగా శ్రీరాముల రమేష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరాముల మల్లేష్, కోశాధికారిగా సుల్తాన్ సంతోష్, ఉపాధ్యక్షులుగా రేవల్లి రాయమల్లు లు ఎన్నిక కాగా వారిని రాష్ట్ర అధ్యక్షుడు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## బెల్లంపల్లి సిఓఈ ప్రిన్సిపల్ ఐనాల సైదులు ఖమ్మం జిల్లాకు బదిలీ




**బెల్లంపల్లి, జులై 13, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి సిఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు ఖమ్మం జిల్లా ముదిగొండ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఐనాల సైదులు విలేకరులతో మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలుగా 2015 నుండి 2024 మీ సహకారం మరువలేనిది. మీరు ఇచ్చిన ప్రోత్సాహంతో బెల్లంపల్లి ఎవరెస్ట్ అంత ఎత్తుకు ఎదిగింది. పేదింటి బిడ్డలను ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, సైంటిస్టులుగా, పరిశోధకులుగా ఇంకా అనేక రంగాల్లో తీర్చిదిద్దే గొప్ప అవకాశం బెల్లంపల్లి ప్రిన్సిపల్ గా నాకు కలిగింది. నా ప్రతి అడుగులో మీ ప్రోత్సాహం మరువలేనిది. మీరు ఇచ్చిన సహకారం నన్ను ఎంతగానో ముందుకు నడిపించింది. అందరని ద్రాక్షగా ఉన్నటువంటి ఉన్నత విద్యను మన అడవి బిడ్డలు అందుకోవడంలో వారికి కొండంత ధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడిపించడంలో మా సిబ్బందితో పాటు మీ గొప్ప సహకారం నేను ఎప్పటికీ మరువలేను. సాధారణ బదిలీల్లో భాగంగా బెల్లంపల్లి నుండి ఖమ్మం జిల్లా ముదిగొండ కు బదిలీ కావడం జరిగిందని అన్నారు.

## మొహర్రం ఉత్సవానికి ముస్తాబైన పీరీలు

### - మునిపెల్లి గ్రామంలో జాతర



**లక్ష్మణ చాంద, జులై 13,సూర్య మేజర్ న్యూస్**
లక్ష్మణ చాందలోని మునిపెల్లి గ్రామంతో పాటు పలు గ్రామాలలో మొహర్రం ఉత్సవాలకు పీరిలు (పంజలు) సిద్ధం చేశారు. ఈ ఉత్సవాన్ని మండలంలోని మిగితా గ్రామాలలో కంటే మునిపెల్లి గ్రామంలో వైభవంగా నిర్వహిస్తారు.తమ ప్రాంత ప్రజలను కాపాడటం కోసం పదవులతోపాటు ప్రాణాలను సహితం త్యాగం చేసిన ముస్లిం పాలకులైన ఇమామ్ హసన్,హిమామ్ ఉస్సేన్‌ల స్మారకార్థం నిర్వహించే ఈ పండగలో హిందువులు ముస్లింలు పాల్గొని మతసామరస్యం చాటే సంగతి అందరికీ తెలిసిందే.ఈ ఉత్సవం సంధర్భంగా స్థానికంగా ఐదు రోజులపాటు అస్సైదులా, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.మొహర్రం పర్వదినాన మునిపెల్లి గ్రామంలో జాతర కూడ కొనసాగుతుంది. మునిపెల్లిలో జరిగే ఈ ఉత్సవానికి చుట్టు ప్రక్కల గ్రామాలతోపాటు, వివిధ మండలాలకు చెందిన ప్రజలు వందలాది సంఖ్యలో పాల్గొంటారు.

## పెరుగుతున్న విద్యుత్ వినియోగం దృష్ట్యా కొత్త డిటీఆర్ ఏర్పాటు

**కాసిపేట, జులై 13, సూర్య మేజర్ న్యూస్**
పెరుగుతున్న విద్యుత్ వినియోగం దృష్ట్యా పాత ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో కొత్త డిటిఆర్ ను శనివారం ఏర్పాటు చేశారు. కాసిపేట మండలంలోని కొండాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల 100 కెవిఎ ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో 160 కెవిఏ డిటిఆర్ ను ఏర్పాటు చేశారు. ఓవర్ లోడ్, లో – ఓల్టేజ్ సమస్యని అధిగమించడానికి కొత్త డిటిఆర్ నీ ఏర్పాటు చేసినట్లు అసిస్టెంట్ ఇంజనీర్ స్వర్ణలత తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనం నడిపితే కఠిన చర్యలు

### - మద్యం తాగి వాహనాలు నడపవద్దు - మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి - కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి

**కడెం,జులై 13, సూర్య మేజర్ న్యూస్ :**
కడెం మండలంలోని పలు గ్రామాలలో పలువురు రోడ్ల మీద మరియు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్నారని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్య నేరమని కడెం మండల ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి అన్నారు. శనివారం రోజున సరైన వాహన పత్రాలు లేని వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరు కూడా మైనర్లకు బైకులు గాని, స్కూటీలు గాని ఇవ్వరాదని, అలా ఎవరైనా ఇచ్చినచో యజమాని పై కేసులు



నమోదు చేయబడతాయని అన్నారు. రాత్రి 10 దాటిన తర్వాత యువకులు ఎవరు రోడ్లపై తిరగవద్దని అన్నారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువకులు దూరంగా ఉండాలని, ఎవరు కూడా బానిసలు కావద్దని హెచ్చరించారు, యువకులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, పట్టుదలతో వాటిని సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. యువకుల తల్లిదండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారు గమనిస్తూ ఉండాలని అన్నారు. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు ఎవరైనా తీసుకున్న, లేదా అమ్మిన, పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అట్టి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు, ప్రజలకు పోలీసులకు మధ్య సమన్వయం ఉండాలని అన్నారు.ఇందులో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ముధోల్, జులై 13,సూర్య మేజర్ న్యూస్**
సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిల్లల వైద్య నిపుణులు బందెల నరేష్ అన్నారు. శనివారం ముధోల్ మండల కేంద్రంలోని రబింద్ర ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి వివరించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మురికి గుంటలు దోమల పెరుగుదలకు నివాసాలని, వాటిని పరిసరాల్లో లేకుండా చూసుకోవాలని, పూలకుండీలు, కూలర్లలో నీటిని ఎప్పటికప్పుడు మార్చాలని, దోమల ద్వారా కలిగే డెంగ్యూ చాలా ప్రమాదకరమని, ఇది రక్తపలకికలు తగ్గేలా చేసి, మనిషి మరణానికి దారితీస్తుందని తెలిపారు. వ్యాధులు రాకముందే జాగ్రత్త అవసరమని, భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, శరీరం అంతా కవరయ్యేలా దుస్తులు ధరించాలని, అలాగే ఈగలు పెరగకుండా అరికట్టాలని పరిసరాలో బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ.. డాక్టర్ నరేష్ ఎన్నో క్యాంపులు, నిర్వహించి వేలమందికి ఉచిత మందులు అందించారని, ఆయన చెప్పిన సూచనలు పాటించాలని అన్నారు. బయట లభించే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ కు పాఠశాల యజమాన్యం సన్మానించింది. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**బజార్హత్నూర్ , జులై 13,సూర్య మేజర్ న్యూస్**
అదిలాబాద్ జిల్లా, బజార్హత్నూర్ కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం హైస్కూల్లో జరిగినది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కమిటీ సభ్యులు కుంటాల రాములు , వైస్ ప్రెసిడెంట్ చంద్రకళ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో కుంటాల రాముడు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మరియు కార్మికుల పెండింగ్ బిల్లులు పెండింగ్ జీతాలు ఐదు నెలల కోడిగుడ్ల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల శ్రమ దోపిడీ చేయిస్తూ వస్తుందని. ఇప్పటివరకు నయా పైసా జీతం పెంచలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు .కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ కార్మికులకు వంట సరుకులు కోడిగుడ్లు నిత్యవసర సరుకులు ప్రభుత్వాలే సరఫరా చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 10000 రూపాయలు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందని, వెంటనే తొందరలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రతి గ్రామాలలో ప్రతి స్కూల్లో వంటగదిలేక పిల్లలకు ప్లేట్లు గ్లాసులు కార్మికులకు వంట వండడానికి గంజులు సప్లై చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఈ చంద్రకళ మాట్లాడుతూ పనికి తగ్గ వేతనాలు పెంచాలని పిఎఫ్ ఈఎస్ఐ కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ 20 లక్షలు ఇవ్వాలని, కార్మికులు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల నాయకులు లక్ష్మి ,అనిత, శోభ, షబానా, బజార్ మండలంలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా పలువురికి గాయాలు



**ముధోల్, జూలై13 ,సూర్య మేజర్ న్యూస్**
తానూర్ మండలంలోని బొమ్మి శివారు ప్రాంతంలో శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఐదుగురు స్వల్పంగా గాయాలయ్యాయి. స్థానికులు గాయపడ్డ వారిని భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

**ముధోల్, జూలై13 ,సూర్య మేజర్ న్యూస్**
తానూర్ మండలం ఎల్వి గ్రామానికి చెందిన ప్రముఖ విలేకరి గంగారెడ్డి శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ శనివారం ఎల్విలో నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొని పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని కోరుకున్నారు.



## శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం
# ముందు ఏఐటీయూసీ ధర్నా



**శ్రీరాంపూర్, జులై 13, సూర్య మేజర్ న్యూస్:**

బొగ్గు గనుల వేలాన్ని వ్యతిరేకిస్తు శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ముందు శనివారం ఏఐటీయుసి నాయకులు ధర్నా చేసినారు.తెలంగాణ రాష్ట్రంలోని గోదావరి పరివాహక ప్రాంతంలో వెలువడిన బొగ్గు నిక్షేపాలను కేంద్ర ప్రభుత్వం వేలం వేయడాన్ని గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్న ఏఐటీయుసిగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఏఐటీయూసీ నాయకులు అన్నారు. ఇందులో భాగంగా ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ వారం రోజుల నుండి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయాల ముందు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామని, తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు నిక్షేపాలను నామినేషన్ పద్ధతిలో ప్రభుత్వం సింగరేణి సంస్థకే కేటాయించాలన్నారు.గుజరాత్,ఝార్ఖండ్ ,ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాలలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు అక్కడ ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలకు ఏ విధంగా నామినేషన్ పద్ధతిలో ఇచ్చారో అదేవిధంగా ఇక్కడ కూడా బొగ్గు నిక్షేపాలను వేలంపాట లేకుండా సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గుర్తింపు కార్మిక సంఘం ఆధ్వర్యంలో బొగ్గు నిక్షేపాలు సింగరేణి సంస్థకు కేటాయించేంతవరకు ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలిపారు. అనంతరం జనరల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వీరభద్రయ్య, ముసుకే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా ,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మేకల దాసు,బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు,బ్రాంచ్ సహాయ కార్యదర్శిమోత్కూరి కొమురయ్య, సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, బ్రాంచ్ నాయకులు రాచర్ల చంద్రమోహన్, సంపత్ ,నాగభూషణం ,ప్రసాద్ రెడ్డి, అఫ్రోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## భైంసా పోలీసుల ఆధ్వర్యంలో
# సామూహిక వన మహోత్సవ కార్యక్రమం



**భైంసా,జులై 13,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ వన మహోత్సవంలో భాగంగా ఓల్డ్ పోలీస్ స్టేషన్ ఏరియాలో ఏఎస్పీ అవినాష్ కుమార్,ఎస్డీపీఓ, భైంసా సబ్ డివిజన్ ఆధ్వర్యంలో భైంసా పట్టణ సీఐ రాజా రెడ్డి,ఎస్ఐ షరీఫ్,ఆర్ఐ వసంత్,ఆర్ఎస్ఐ గణేష్,పోలీసు సిబ్బంది సామూహికంగా మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఏఎస్పీ అవినాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ విధిగా 4 మొక్కలు నాటి వాటి సంరక్షణను చూడాలని సూచించారు.

## మండల విద్యాశాఖాధికారి పోస్టులు భర్తీ చేయాలి

**నిర్మల్ జులై 13, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా పెన్షనర్స్ భవన్ లో శనివారం జరిగిన తెలంగాణ పీ. ఆర్. టీ. యు. అత్యవసర సమావేశంలో అర్హతలు కలిగిన సీనియర్ స్కూల్ అసిస్టెంట్స్‌కు మండల విద్యాశాఖాధికారిగా ప్రమోషన్స్ కల్పించాలనే ఉద్దేశంతో కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రమోషన్స్ ఇప్పించాలని నిర్మల్ జిల్లా ఎస్. ఎస్. ఏ. ప్రెసిడెంట్ మడిపల్లి హరిహరనాథ్ విజ్ఞప్తి చేశారు.

## ఎంపీపీ సేవలు అభినందనీయం మాజీ జడ్పీ చైర్ పర్సన్ వి శోభారాణి సత్యనారాయణ గౌడ్

**సారంగాపూర్ జులై13 సూర్య మేజర్ న్యూస్**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ వి. శోభారాణి, సోన్ మండల తాజా మాజీ మండల అధ్యక్షురాలు మానస హరీష్ రెడ్డిలు ఐదేళ్లపాటు అభివృద్ధి సంక్షేమ రంగాల్లో విశేషంగా కృషి చేశారని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ వి శోభారాణి నిర్మల్ మండల మాజీ ఎంపీపీ వి సత్యనారాయణ గౌడ్ కొనియాడారు. శనివారం చైర్పర్సన్ నివాసం నిర్మల్‌లోని ఇందిరానగర్‌లో మానస హరీష్ రెడ్డిల దంపతులను శాలువలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా శోభారాణి, సత్యనారాయణ గౌడ్ వారు మాట్లాడుతూ పదవీకాలం ముగిసిన ప్రజల్లో ఉండి సేవలు అందించాలని సూచించారు నిస్వార్థంగా సేవలు అందించి ఇతరులకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ చందా మండల మాజీ ఎంపీపీ సరికేలా గంగన్న, భాజపా సోన్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అశోక్, నాయకులు నరేష్, నరసయ్య, రమేష్ రెడ్డి, భాజపా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రూ. 20 కోట్లు మంజూరు చేసి
# అడ ప్రాజెక్టు పూర్తి చేయాలి

**- డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్**

**కాగజ్ నగర్, జులై 13, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వం తక్షణమే రూ.20 కోట్లు మంజూరు చేసి ఎన్నో ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న అడ ప్రాజెక్టు పూర్తి చేసి, రైతాంగాన్ని ఆదుకోవాలని భారాస నాయకులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం కాగజ్ నగర్ మండల పరిధిలోని ఈస్గాం మార్కెట్, బెంగాలీ క్యాంప్ నెం. 3,4,5,9,10 లలో పార్టీ శ్రేణులతో కలిసి క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చెరువులను పరిశీలించారు.ప్రభుత్వం సాగునీటి వనరులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. చెరువుల కాలువలు పూడుకుపోయి, తూము ద్వారం గేట్లు మరమ్మతులకు గురైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అడా ప్రాజెక్టు కాలువలు తవ్వి ఏడేళ్లైనా రైతులకు సాగునీరు అందడంలేదన్నారు.కాలువల తవ్వకం ద్వారా కాంట్రాక్టుల జేబులు నిండాయి తప్ప,రైతుల పొలాలకు చుక్క సాగునీరు అందడంలేదని విమర్శించారు. బెంగాలీ క్యాంప్ నెం.10 లోని అప్పర్ డ్యాం, క్యాంప్ నెం.4 లోని లోయర్ డ్యాంతోపాటు స్థానిక చెరువుల గ్రోయిన్ గేట్లు మరమ్మతులకు గురై ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఈ కాలువలకు మరమ్మతులు చేస్తే బెంగాలీ క్యాంపు పరిధిలో సుమారు 3,000 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని రూ.20 కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానిక రైతులతో కలిసి త్వరలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ పర్యటనలో పార్టీ నాయకులు లెండుగురే శ్యామ్ రావు,ఆవుల రాజ్ కుమార్, కొండ రాంప్రసాద్, మిథున్ బిశ్వాస్, నిత్యానంద మహంతు, కాశిపాక రాజు, రాంటెంకి నవీన్, గోపి, విశ్వనాథ మండల్, సుజిత్ దాస్, నిరంజన్, షోలెన్, ఇంద్రజిత్, దిలాజ్ బిశ్వాస్ తదితరుల పాల్గొన్నారు.



## ప్రభుత్వాలు కొన్ని యాప్లను బ్యాన్ చేయాలి
### -కళాశాలలో, సోషల్ మీడియా పై క్లాసులు బోధించాలి

**నిర్మల్ ,జులై 13, సూర్య మేజర్ న్యూస్**




సోషల్ మీడియాలో చిక్కుకుపోతున్న యువత – పి డి ఎస్ యు యువత మద్యానికి డ్రగ్స్ కు అలవాటై అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. జల్సాలకు అలవాటై ఈజీ మని కోసం పక్కదారులు పడుతున్నారు. అని పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు సింగర్ వెంకటేష్ జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్లో ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ సోషల్ మీడియాలో చెడు రీల్స్ ను చూస్తూ అట్రక్షన్ ఐ వాటిని అనుసరిస్తూ సోషల్ మీడియా లోనే విలీనం అవుతున్నారు ప్రభుత్వాలు కొన్ని యాప్లను బ్యాన్ చేయాలని కోరుతున్నాం, నిన్న నిర్మల్ లో జరిగిన సంఘటనపై మతిన్ మాఫియా పేరిట ఆగడాలు సృష్టిస్తున్న వారిపై పూర్తి విచారణ జరిపించి, చర్యలు చేపట్టాలని ఈ లాంటిసంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని యువత సోషల్ మీడియాలో వస్తున్న చెడు వాటిపైన ఎక్కువ దృష్టి సారిస్తున్నారని దీనికోసం ప్రత్యేకంగా కళాశాలలో, సోషల్ మీడియా పై క్లాసులు బోధించాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో నాయకులు, రాజ్ మారుతి, రాజేష్, నవీన్ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపాల్ సైదులు ఘనంగా సన్మానించిన విద్యార్థులుతోటి,ఉపాధ్యాయులు



**బెల్లంపల్లి టౌన్, జులై 13 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి గురుకుల పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపాల్‌కు విద్యార్థులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సైదులు మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా నుండి మీ సహకారం మరువలేనిది అని తెలిపారు.మీరు ఇచ్చిన ప్రోత్సాహంతో బెల్లంపల్లి ఎవరెస్ట్ అంత ఎత్తుకు ఎదిగి పేదింటి బిడ్డలను ఇంజనీర్లుగా,డాక్టర్లుగా, సైంటిస్టులుగా,పరిశోధకులుగా ఇంకా అనేక రంగాల్లో తీర్చిదిద్దే గొప్ప అవకాశం బెల్లంపల్లి ప్రిన్సిపల్ గా నాకు కలిగింది అని తెలిపారు.నా ప్రతి అడుగులో మీ ప్రోత్సాహం మరువలేనిది, మీరు ఇచ్చిన సహకారం నన్ను ఎంతగానో ముందుకు నడిపించింది అని కొనియాడారు.అందని ద్రాక్షగా ఉన్నటువంటి ఉన్నత విద్యను మన అడవి బిడ్డలు అందుకోవడంలో వారికి కొండంత ధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడిపించడంలో మా సిబ్బంది తో పాటు మీ గొప్ప సహకారం నేను ఎప్పటికీ మరువలేను అని తెలిపారు.సాధారణ బదిలీల్లో భాగంగా బెల్లంపల్లి నుండి ఖమ్మం జిల్లా ముదిగొండ కు బదిలీ అవుతున్నానని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే ఉపాధ్యాయ సర్వీస్ రూల్స్ సాధిస్తాం

**నిర్మల్ జులై 13, సూర్య మేజర్ న్యూస్**

త్వరలోనే ఉపాధ్యాయ సర్వీస్ రూల్స్ సాధిస్తామని పి ఆర్ టీ యు టి ఎస్ జిల్లా అధ్యక్షుడు రమణ రావు అన్నారు. శనివారం పి ఆర్ టీ యు భవన్లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వచ్చే రెండు నెలల్లో ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించి పదోన్నతులను ఇప్పిస్తామని, 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు బదిలీ చేయడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు.

